# 2nd meeting of the India-Central Asia Dialogue

October 27, 2020

# భారత్-మధ్య ఆసియా చర్చల 2వ సమావేశం

అక్టోబర్ 27, 2020

1. భారత్-మధ్య ఆసియా చర్చల 2వ సమావేశం డిజిటల్ వీడియో కాన్ఫరెన్స్ పద్ధతిలో 28 అక్టోబర్ 2020న జరగనుంది. భారత్, కజకిస్థాన్, తజికిస్థాన్, తుర్క్మెనిస్థాన్ మరియు ఉజ్బెకిస్థాన్ విదేశాంగ మంత్రులతో పాటు కిర్గిజ్ రిపబ్లిక్ తొలి డిప్యూటీ విదేశాంగ మంత్రి కూడా ఈ సమావేశంలో పాల్గొననున్నారు. ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఆఫ్ఘనిస్థాన్ తాత్కాలిక విదేశాంగ మంత్రి కూడా ప్రత్యేక ఆహ్వానితుడిగా ఈ సమావేశానికి హాజరుకానున్నారు.
2. రాజకీయ, భద్రత, ఆర్థిక మరియు వాణిజ్యం, మానవతావాదం మరియు సాంస్కృతిక విషయాలతో పాటు పరస్పర ప్రయోజనాలు కలిగిన ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలు సహా విస్తృత స్థాయి రంగాలపై మంత్రులు తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. ఈ ప్రాంతంలో అనుసంధానత మరియు అభివృద్ధి భాగస్వామ్యాలను ప్రోత్సహించడంపై మంత్రులు ప్రత్యేకంగా చర్చలు జరపనున్నారు.
3. భారత్-మధ్య ఆసియా చర్చల మొదటి సమావేశాన్ని 13 జనవరి 2019న ఉజ్బెకిస్థాన్‌లోని సమర్కండ్‌లో భారత్-ఉజ్బెకిస్థాన్ సంయుక్తంగా నిర్వహించాయి. భారత్ మరియు మధ్య ఆసియా దేశాల మధ్య సహకారాన్ని మరింత పటిష్టం చేసుకోవడానికి ఇది ఒక వేదికగా మరుడు పోసుకుంది.

**న్యూఢిల్లీ**
**అక్టోబర్ 27, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.